01 page 11_01 page 11.qxd 10-06-2026 PM 10:28 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
11 జూన్ 2026 గురువారం పేజీలు 4

## కర్నూలు జిల్లా అభివృద్ధిపై మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇంచార్జిల సమావేశం



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 10 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా అభివృద్ధిపై జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి టీజీ భరత్ గుప్తా జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. విజయవాడ లోని జలమండలి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, ఆదోని ఇంచార్జి మీనాక్షి నాయుడు, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇన్చార్జి వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా జిల్లా అభివృద్ధిపై చర్చించారు.

## తాగునీటి సమస్యకు.. శాశ్వత పరిష్కారం..!

: జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి
: ఉమ్మడి జిల్లాల్లో రిజర్వాయర్ల నిర్మాణంపై ప్రతిపాదనలు
: విద్యుత్ ప్రమాదాల్లో మృతుల కుటుంబాలకు పరిహారం
: రైతులకు రుణాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష









2లో

**కర్నూలు, జూన్ 10, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాగునీటి సమస్యకు రిజర్వాయర్ల నిర్మాణమే శాశ్వత పరిష్కారమని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, విద్య తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర, పెన్నా నదుల ద్వారా నీటి వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ నిల్వ సదుపాయాల కొరత కారణంగా తాగునీరు, సాగునీటి సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొత్త రిజర్వాయర్ల నిర్మాణంపై ప్రజాప్రతినిధుల సూచనలు స్వీకరించి, తదుపరి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఫ్లోరైడ్ సమస్య, భూగర్భ జలాల కొరతను దృష్టిలో ఉంచుకుని కర్నూలు జిల్లాలోని ఆరు మండలాలు, నంద్యాల జిల్లాలోని రెండు మండలాల్లో మదర్ ప్లాంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌వో ప్లాంట్లు సమర్థంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఎన్‌హెచ్167 రహదారి నిర్మాణం కారణంగా తాగునీటి పైప్‌లైన్లు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

### వాగ్వాదం..
### కాసేపు ఉద్రిక్తత...

: జెడ్పీ సర్వసభ్య సమావేశంలో నేతల మాటల యుద్ధం
: వ్యవసాయ శాఖ అంశా లపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు
: ఎమ్మెల్యేలు పార్థసారథి రెడ్డి, విరూపాక్షి మధ్య వాగ్వివాదం
: పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి..

2లో

కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికార కూటమి, ప్రతిపక్షానికి చెందిన ప్రజా ప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుని కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమావేశంలో

## బరువెక్కిన.. ఎరువులు..!

● ఎరువు బస్తాపై అధికంగా పెంపు
● యుద్ధం నెపంతో మళ్లీ పెరిగిన ధరలు
● మండిపడుతున్న అన్నదాతలు
● (మామూలు) గా.. స్పందిస్తున్న అధికారులు



2లో

రైతులు పండించిన ధాన్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర కల్పించడంలో విఫలమవుతున్నా, ఎరువుల ధరలు మాత్రం పెంచుతూ పోతుండంతో పేద రైతుకు ఎరువుల ధరలు బరువెక్కుతున్నాయి. ధరలను నియంత్రించాల్సిన కేంద్రం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో ఏడాది ఏడాది ఎరువుల ధరలను కంపెనీలు పెంచుతూ పోతున్నాయి. ఇప్పటికే యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ అందించలేని ప్రభుత్వాలు ఇప్పుడు వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో ఎరువుల కంపెనీలు ధరలు పెంచడంతో ధరల పెంపుపై రైతులు మండిపడుతున్నారు.

**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 10 ప్రభాతవార్త :** ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో ఎరువుల కంపెనీలు ధరల మోత మోగిస్తున్నాయి. ఒక బస్తాపై రూ.100 నుంచి రూ.200 దాకా అదనంగా పెంచేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పంటల సాగు భారమై పీకల్లోతు కష్టాల్లో ఉన్న తాము ఏడాదికి రెండుసార్లు ఎరువుల ధరలు పెరిగితే ఎలా బతకాలంటూ కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. మరో కొద్ది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండటంతో ఈసారి పంటలు ఎలా సాగు చేయాలనే విచారంలో ఉన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌తో...

## దేవుడి పేరిట దోపిడీ..!

: అధికార పార్టీ అండతో అడ్డగోలు వసూళ్లు!
: దేవుడి పేరిట దాతలను బురిడీ కొట్టించిన ఆలయ వసూల్ రాజా బాబు !
: కోట్లాది రూపాయల విరాళాలు సొంత జేబుల్లోకి..!
: ఆలయంలో తూతూ మంత్రంగానే అభివృద్ధి
: శివయ్య సన్నిధిలో అడ్డగోలు వసూళ్లు!

భక్తిని అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు స్వాహా చేసిన ఒక వసూల్ రాజా బాబు భాగోతం ఇప్పుడు నంద్యాల జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. జిల్లాలోనే అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రథమ నందీశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పేరిట సాగిన ఈ మెగా స్కామ్..నంద్యాల జిల్లాలోనే అత్యంత పవిత్రమైన క్షేత్రం.. ప్రథమ నందీశ్వర స్వామి ఆలయం. ఆ శివయ్యను దర్శించుకుంటే పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. కానీ, అదే నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని ఒక కిలాడీ బాబు కోట్ల రూపాయల దందాకు తెరలేపాడు. ఆలయ పదవిని అడ్డం పెట్టుకుని.. దేవుడి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామంటూ పెద్ద ఎత్తున వసూళ్లకు దిగాడు.

**నంద్యాల జూన్ 10 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా కేంద్రంలోని ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్తలు, పట్టణ ప్రముఖులు, మరియు భక్తులను టార్గెట్ చేశాడు ఈ వసూల్ రాజా బాబు. "ఆలయ ఆవరణంలో భక్తులకొరకు గదులు అద్భుతంగా తీర్చిదిద్దుతాం.. దాతలుగా ముందుకు రండి" అంటూ నమ్మబలికాడు. శివయ్యపై భక్తితో ఆయా ప్రముఖులు, డాక్టర్లు, వ్యాపారస్తులు అడిగినంత కానుకలు, విరాళాల రూపంలో కోట్ల రూపాయలు కుమ్మరించారు. కోట్లు వసూలు చేయడం అయితే అయిపోయింది.. మరి ఆలయ అభివృద్ధి ఎక్కడ అంటే సమాధానం లేదు! అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉండటంతో, తాను ఏం చేసినా అడిగేవారు లేరనే ధీమాతో ఈ వసూల్ రాజా బాబు రెచ్చిపోయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మైకుల ముందు, ప్రచారాల్లో మాత్రం "ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం" అంటూ ఆర్భాటాలు, బహిరంగ ప్రకటనలు గుప్పించారు. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే శివయ్య సన్నిధిలో తూతూ మంత్రంగానే అభివృద్ధి . దాతలు ఇచ్చిన కోట్లాది రూపాయలు నేరుగా వసూల్ రాజాబాబు సొంత జేబుల్లోకి, సొంత వ్యాపారాల్లోకి వెళ్ళిపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వసూలు చేసిన కోట్లాది రూపాయలకు లెక్కలు లేవు. దేవుడి సొమ్మును నొక్కేసిన ఈ వసూల్ బాబు వ్యవహారంపై ఇప్పుడు శివభక్తులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల భావోద్వేగాలతో, నమ్మకాలతో, విశ్వాసాలతో ఆటలాడుకుంటూ. పట్టణ ప్రముఖులను మోసం చేసిన ఆ వసూల్ రాజాబాబు పై తక్షణమే విచారణ జరపాలి. ఈ వ్యవహారంపై దేవాదాయ శాఖ అధికారులు, ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. చూశారుగా.. అధికార బలం చూసుకుని దేవుడి సొమ్ముకే ఎసరు పెట్టాడు ఆ వసూల్ రాజాబాబు . మరి ఈ కోట్లాది రూపాయల వసూళ్ల భాగోతంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో, ఆ వసూల్ రాజా బాబు వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో బయట పడతారో లేదో చూడాలి.

## ట్రాక్టర్ బోల్తా .. ఇద్దరు దుర్మరణం..!

**వెలుగోడు, జూన్ 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఒప్పివాగు వద్ద ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. వేల్పనూరు గ్రామానికి చెందిన కొల్ల వెంకటేశ్వర్లు,





లింగాపురం గ్రామానికి చెందిన శివ ఇద్దరు కలిసి నన్నూరు మహేష్‌కు చెందిన పొలం దున్నడానికి ట్రాక్టర్‌పై వెళుతున్నారు, శివ అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడుపుతుండగా అది అదుపు తప్పి ఒప్పివాగులో పడిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు, శివ తీవ్రగాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. కొల్ల పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్పై నరేష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసుపై విచారణ చేస్తున్నట్లు ఎస్పై తెలిపారు.

## డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించి దోపిడీ..

నలుగురు అరెస్ట్

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 10 ప్రభాతవార్త** కర్నూలు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించి వ్యక్తి వద్ద నుంచి నగదు లాక్కున్న ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు బీఎన్ఎస్ చట్టం2023లోని సెక్షన్ 308(5)తో పాటు 3(5) కింద కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, డాక్టర్స్ కాలనీకి చెందిన చాకలి శేఖర్ ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం మాధవనగర్‌లోని శ్రీ శిల్పా క్యాటరింగ్ సమీపంలో తన ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, నిందితులు కారులో వచ్చి అడ్డగించారు. అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నావంటూ ఆరోపిస్తూ, తన వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గొంతు పట్టుకుని ఊపిరాడకుండా చేసి, చంపేస్తామని బెదిరించడంతో భయపడిన బాధితుడు తన వద్ద ఉన్న రూ.5,000 నగదును వారికి ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు అందిన సమాచారం మేరకు జోహరాపురం గ్రామ పరిధిలోని సీపీఎం కొట్టాల వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3,000 నగదు, ఘటనలో ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు



## ఎస్ ఐ ఆర్ అవగాహన.. సమావేశం



**కర్నూలు అర్బన్ జూన్ 10 ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని దేవి ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై పాణ్యం నియోజకవర్గ స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ఓర్వకల్లు, కల్లూరు, పాణ్యం, గడి వేముల మండలాలు మరియు కల్లూరు అర్బన్ 16 వార్డుల బూత్ ఇంచార్జ్లు, గ్రామ నాయకులు, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి, ఎస్ఐ ఆర్ నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిఫ్ట్ నిర్లక్ష్యం.. బలి తీసుకున్న ప్రాణం..!

: వాసవీ ఆలయ కళ్యాణ మండపంలో విషాదం..
: మహిళ మృతితో ఆర్యవైశ్యుల్లో ఆగ్రహ జ్వాలలు..!
: భారీ ధర్నాకు సిద్ధమైన బంధువులు,సంఘ నాయకులు..!



**నంద్యాల జూన్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయానికి చెందిన కళ్యాణ మండపంలో జరిగిన లిఫ్ట్ ప్రమాదం విషాదాంతంగా మారింది. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశానికి హాజరైన బేతంచెర్లకు చెందిన సుమారు 50 ఏళ్ల బేమిశెట్టి శారద అనే మహిళ లిఫ్ట్‌లో ఇరుక్కుపోయి తీవ్ర అస్వస్థతకు గురికాగా, చికిత్స పొందుతూ బుధవారం ఉదయం నంద్యాలలోని ఎన్‌ఐటీసీ ఆసుపత్రిలో మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో ఆర్య వైశ్య సమాజంలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతు న్నాయి.. సమావేశం సందర్భంగా లిఫ్ట్‌లోకి వెళ్లిన మహిళ సాంకేతిక లోపంతో గంటల తరబడి చిక్కుకు పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను అతి కష్టం మీద బయటికి తీసి ఆసుపత్రికి తరలించినప్పటికీ పరిస్థితి విషమించి చివరకు మృతి చెందింది. ఊపిరితిత్తులు దెబ్బ తినడంతో పాటు మెదడుకు ఆక్సిజన్ సరఫరా నిలిచిపోవడం వల్ల ఆరోగ్యం మరింత క్షీణించినట్లు తెలిసింది..

**నిర్లక్ష్యమే కారణమంటూ... ఆరోపణలు..!**

ఘటన జరిగినప్పటి నుంచి ఆలయ పాలకవర్గం స్పందించిన తీరు పట్ల బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం పరామర్శించకపోవడం, బాధ్యత స్వీకరించే ప్రయత్నం చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లిఫ్ట్ నిర్వహణలో జరిగిన నిర్లక్ష్యమే ఈ మరణానికి కారణమని ఆరోపిస్తున్నారు. ఆర్యవైశ్యుల్లో ఆగ్రహావేశాలు. బేతంచెర్లకు చెందిన మహిళ మృతి చెందిందన్న వార్త వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు, బంధువులు, సంఘ నాయకులు నంద్యాల అమ్మవారి శాల వద్దకు చేరుకున్నట్లు సమాచారం. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నాకు

● వివరాలు 2లో

## ఎమ్మిగనూరులో.. గంజాయి ముఠా అరెస్ట్

: డీఎస్పీ భార్గవి వివరాలు వెల్లడి

**ఎమ్మిగనూరు రూరల్ జూన్ 10 ప్రభాతవార్త** ఎమ్మిగనూరు లో డి ఎస్ పి భార్గవి అధ్యక్షతన గంజాయి ముఠాను పోలీసులు గుట్టు రట్టు చేసి అదుపులో కి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తామని తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 9న గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో నందవరం ఎస్సై తిమ్మారెడ్డి, ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి, వారి పోలీస్ బృందంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారని, అందులో భాగంగా అనుమానాస్పద వాహనాన్ని తనిఖీ చేయగా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు . వీరిలో నలుగురు మేజర్లు కాగా, ఒకరు సీసీఎల్ నిందితుడిగా గుర్తించామన్నారు. నిందితుల వద్ద నుంచి సుమారు 3.34 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు పెద్దకొత్తిలి



గ్రామంలోని ఓ ఆశ్రమం సమీపంలో గంజాయిని పండించి, ఎండబెట్టి పౌడర్ రూపంలోకి మార్చి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణ లో తేలినట్లు తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. గంజాయిని పండించడం, రవాణా చేయడం, విక్రయించడం లేదా వినియోగించడం చట్టరీత్యా నేరమని, అలాంటి వ్యక్తులుకు కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఇలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో రూరల్ ఎస్ ఐ. కె. శ్రీనివాసులు, నందవరం ఎస్ ఐ. తిమ్మారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి ఓట్ల పరిశీలనలో పాల్గొనాలి..

: ఎస్ఐఆర్(సర్) వర్క్‌షాప్‌లో నేతలు పిలుపు..




**కోసిగి, జూన్ 10, ప్రభాతవార్త :** పార్టీ కార్యకర్తలు. నాయకులు సమన్వయంతో పనిచేయాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి తనయులు రాకేష్‌రెడ్డి అన్నారు.. బుధవారం కోసిగిలోని ఎల్ఎల్‌సి అతిథి గృహంలో మండల టీడీపీ అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి అధ్యక్షతన బూత్ లెవెల్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, బిఎల్‌వోలు,కార్యకర్తలతో సర్‌పై వర్క్‌షాప్‌ను నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎని న్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా మంత్రాలయి నియోజకవర్గంలోనిక్లస్టర యూనిట్ బూత్ గ్రామ కమిటీ మండల కమిటీ సీనియర్ నాయకులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంనునిర్వహించారు..జూన్ నెల 15వ తేది నుండి జూలై 15వ తేది వరకు బిఎల్‌వోలు క్షేత్రస్థాయిలో బిఎల్‌ఏలతో కలసి ఇంటింటికి తిరిగి ఓట్లు చేర్పులు, మార్పులు సంబంధించిన సంబంధిత పత్రాలను సమర్పించి రసీదులను పొంది ఓటర్‌లిస్ట్ మీద ప్రత్యేకమైన శ్రద్ధతో పనిని నిర్వర్తించాలన్నారు.. బిఎల్ఎలను సమన్వయం చేసే విధంగా క్లస్టర్ యూనిట్‌లుబాధ్యతగా తీసుకొని టెక్నికల్ సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలను తీర్చాలని సూచించారు.. గతంలోమ్యాపింగ్ అయిన ఓటరుకు ఎలాంటి ధృవీకరణ పత్రాలు అవసరం లేదన్నారు.. బిఎల్‌వోలు ఇప్పటి వరకు మ్యాపింగ్ కాని ఇళ్లను గుర్తించి ప్రతి ఓటరును మ్యాపింగ్ చేయాలన్నారు.. అంతేకాక చిరునామ మార్పులు, పేర్ల మార్పులు, పోలింగ్ బూతుల మార్పులు, ఫోటోల మార్పులు తదితర అంశాలపై ఇప్పుడే నమోదు చేసుకోవాలన్నారు.. మార్కెట్ యార్డు చైర్మన్ చింతలగేని నర్సా రెడ్డి సభనుద్దేశించి మాట్లాడుతూ ఇంత వరకు ఇంటర్ చదువుకున్న విద్యార్థులకు హాస్టల్ వసతి లేదని, నియోజకవర్గ స్థాయిలో కోసిగిలో హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు.. అయితే గతంలో బీసీ హాస్టల్‌నిర్వహించన హాస్టల్‌లోనే ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉపయోగ కరంగా ఉంటుందని, ఈ విషయాన్ని ఇంచార్జీ సానుకూలంగా స్పందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తోవి రామకృష్ణ, జక్కనిగేని వెంకటేశ్వర్లు,హోలగుంద కోసిగయ్య, సాతనూరు కోసిగయ్య, వక్రాణి వెంకటేశ్వర్లు, అరవిల్లి వీరేష్, జ్ఞానేష్, రంగారెడ్డి, సంజీవగేని ఈరన్న, ఆయా గ్రామాల నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, బిఎల్ఓలు, బిఎల్ఎలు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలి



**హొళగుంద, జూన్ 10, ప్రభాతవార్త;** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి టీడీపీ పార్టీ కార్యకర్త పార్టీ విజయం కోసం కృషి చేయాలని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎల్ఎల్‌సీ అతిథి గృహ ఆవరణలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జి వీరేంద్ర అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలన్నారు. టీడీపీ విజయానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. అర్హులైన ప్రతివ్యక్తికి ఓటు ఓటర్ జాబితాలో ఉండేలా చూడాలన్నారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి హొళగుంద మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్, ఈ.గోవిందగౌడ్, చిన్నహ్యాట శేషగిరి, హెబ్బటం విష్ణువర్ధనరెడ్డి, అబ్దుల్‌సుభాన్, దుర్గయ్య, పంపాపతి, ముల్లా నభీరసూల్, మురళి, ఎర్రిస్వామి, బాబుసాబ్, బాగోడి రాము, వెంకటగిరి, వలీబాష పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సహాయక పరికరాల పంపిణీ



**బనగానపల్లె, జూన్ 10 ప్రభాత వార్త:** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విద్యాభివృద్ధి, స్వయం ఆధారిత జీవనానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయక పరికరాలు ఎంతో దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి పి. స్వరూప, జిల్లా సమ్మిళిత విద్యా సమన్వయకర్త జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని భవిత కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలు విద్యలో ముందంజ వేయడానికి, వారి రోజువారీ కార్యకలాపాలను స్వయంగా నిర్వహించడానికి ఇటువంటి పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు చక్రాల కుర్చీలు, చేతికర్రలు, మానసిక వికలాంగత కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక అభ్యాస కిట్లు, నడవడానికి ఇబ్బంది పడుతున్న పిల్లల కోసం నడక సహాయక పరికరాలను పంపిణీ చేశారు. మొత్తం 38 సహాయక పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు.సహాయక పరికరాల సంస్థ ప్రతినిధి ప్రసన్నకుమార్, ఎస్. శ్రీనివాసరావు, బి. ఇందిరా, ప్రత్యేక ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన ర్యాలీ, సభకు పిలుపు



**బనగానపల్లె, జూన్ 10, ప్రభాత వార్త :** ఈనెల 12 వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల మండలాల ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, అనుబంధ సంఘాల కన్వీనర్లు, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సభకు హాజరయ్యే వైఎస్సార్సీపీ శ్రేణుల వాహనాల పార్కింగ్‌ను స్థానిక హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## వేసవి కరాటే శిక్షణ విజయవంతం



**బనగానపల్లె, జూన్ 10, ప్రభాతవార్త:** పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో క్రీడా, యుద్ధకళల శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 10 వరకు నిర్వహించిన 40 రోజుల వేసవి కరాటే శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా బెల్ట్ అర్హత పరీక్షతో పాటు శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు తెలుపు బెల్ట్ నుంచి నారింజ రంగు బెల్ట్ వరకు పదోన్నతి బెల్టులను రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణ నైపుణ్యాలను ప్రదర్శించి అతిథుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, ప్రధాన శిక్షకులు కరాటే భాషా, ఫిదా హుస్సేన్, జియా అబ్బాస్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బనగానపల్లెలో క్రీడల అభివృద్ధికి నిరంతరం ప్రోత్సాహం, సహకారం అందిస్తూ యువతను ప్రోత్సహిస్తున్న బీసీ ఇందిరా రెడ్డికి సంస్థ విద్యార్థులు, శిక్షకులు, తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి



**బనగానపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:** ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఎన్. ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. జిల్లా యూటీఎఫ్ సహాధ్యక్షుడు సత్యప్రకాశ్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23(1)లో తగిన సవరణలు చేపట్టాలని కోరారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 2028 ఆగస్టు31 నాటికి అన్ని ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించాలని నిర్దేశించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇప్పటికే 30 సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్న పలువురు ఉపాధ్యాయులు టెట్ అర్హత విషయంలో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించి, వారు బోధిస్తున్న సబ్జెక్టుల వారీగా పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రత్యేక టెట్‌లో అర్హత మార్కులను 100కు 40గా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. పంజాబ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ప్రత్యేక టెట్ నోటిఫికేషన్లు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అదే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల ఆర్థిక కార్యదర్శి వై. మనోహర్, గౌరవ అధ్యక్షుడు బి. సుధాకర్, సహాధ్యక్షుడు వీర కుమార్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు కె.ఎం. నాగరాజు, ఎన్. సతీష్, పూజారి శ్రీనివాసులు, వై. సుంకన్న, రాఘవేంద్ర, మల్లికార్జున రావు, కె. గోపాల్,కె. మల్లికార్జున, శంకర్ నాయక్,ఎం.విజయ్ కుమార్,లక్ష్మీనాయక్ పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు ధరఖాస్తులు

**కర్నూలు విద్య, జూన్ 10, ప్రభాతవార్త:** జిల్లాలో ఏపీ మోడల్‌స్కూల్‌లో 2026-27 విద్యాసంవత్సరానికి 6,7,8,9వ తరగతుల మిగులు సీట్లకు ప్రవేశాల కోసం ధరఖాస్తులు ప్రారంభమయ్యాయి. 6వ తరగతి ప్రవేశాల విషయంలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అనంతరం ఖాళీలుంటే నాన్ లోకల్ అభ్యర్థులను కటాఫ్ మార్కులతో సంబంధం లేకుండా పరిగణలోకి తీసుకుంటారు. మిగిలివున్న సీట్లు 7,8,9 తరగతులు, ఇంటర్ మొదట సంవత్సరం మిగులు సీట్లకు అర్హులైన విద్యార్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ నందు ఈనెల 10 నుండి 20 వరకు, ప్రవేశ పరీక్ష 6 నుండి 9 తరగతుల వరకు ఈనెల 24వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా ఈనెల 25న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 26న ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం విద్యార్థుల ఆన్‌లైన్ ప్రవేశాలు ఉంటాయన్నారు. మిగులు సీట్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక, స్థానికేతర అభ్యర్థులతో భర్తీచేయడం జరుగుతుందన్నారు.

## వెల్దుర్తి సీనియర్ పాత్రికేయునికి మాతృవియోగం

**వెల్దుర్తి, జూన్ 10, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాసులు మాతృమూర్తి అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్న ఆమెను కర్నూల్లో వైద్య చికిత్సలు అందించారు. అయితే కోలుకోలేక ఆమె మరణించింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా,మండల జర్నలిస్టుల సంఘం నాయకులు వెల్దుర్తికి చేరుకొని ఆ మాతృమూర్తి మృతదేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. శ్రీనివాసులకు, అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు. పరామర్శించిన వారిలో జర్నలిస్ట్ సంఘం నాయకులు మద్దిలేటి, నాగరాజు, కుమార్, వెల్దుర్తి మండల జర్నలిస్టుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నెట్టేకల్ లో వెలిగిన లైట్లు

: వార్త కథనానికి స్పందన



**ఆదోని రూరల్, జూన్ 10, ప్రభాతవార్త :** ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో ఈనెల 9వ తేదీన నెట్టేకల్లో వెలగని వీధి దీపాలు అనే కథనం ప్రభాత వార్త పత్రికలో రావడం జరిగింది. అందుకు స్పందించిన అధికారులు బుధవారం ఉదయం గ్రామంలో వెలగని వీధిలైట్లును తొలగించి మరమ్మతులు చేపట్టారు. ఎంపీడీవో నాగరాజ్ స్వామి ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రెటరీ గ్రామంలో వెలగని వీధిలైట్లు అన్ని కూడా తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు . దీంతో గ్రామంలో ఉన్న ప్రజలు అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. తాము వర్షాకాలం కావడంతో వెలుతురు లేక విష పురుగుల మధ్య ఇబ్బందులు పడుతున్నామని తెలుసుకొని వార్త పత్రికలో రాసిన వార్త జర్నలిస్ట్ మహేష్ యాదవ్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ జాబితా పై అప్రమత్తంగా ఉండాలి..

**చిప్పగిరి, జూన్ 10, ప్రభాతవార్త :** ప్రస్తుతం గ్రామాలలో స్థానిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తున్నారని కనుక టిడిపి నాయకులు కార్యకర్తలు ఓటర్ జాబితా పై అప్రమత్తంగా ఉండి మన కార్యకర్తల ఒక్క ఓటు కూడా తొలగించకుండా చూసుకోవాలని మండల టిడిపి కన్వీనర్ కొండా పురుషోత్తం పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రం చిప్పగిరిలోని టిడిపి కార్యాలయం నందు మండల స్థాయి సమావేశం మండల కన్వీనర్ కొండా పురుషోత్తమ్ అధ్యక్షతన,బెల్డోన సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు,ఎబీసీ కాలువ డిసి ప్రెసిడెంట్ నగరడోన కిష్టప్ప,క్లస్టర్ ఇంచార్జ్ ప్రభాకర్,జిల్లా నాయకురాలు కొండా తులసి ఆధ్వర్యంలో నిర్వహించారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి నెల రెండవ బుధవారం కు సంభందించి మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశంలో యూనిట్ స్థాయి సమావేశాల నుండి వచ్చిన ప్రధాన సమస్యలు,సూచనలు,పార్టీ కార్యక్రమాలు,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు,ఓటర్ లిస్టు అంశాలపై సమీక్ష చేపట్టారు.హాజరైన సభ్యుల హాజరును నమోదు చేసి ఫీడ్ బ్యాక్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరిగింది.తీర్మానాలు రూపొందించి మై టిడిపి యాప్లోనమోదు చేసినట్లు చెప్పారు. హంద్రీనీవా కాలువ నుండి ఏబీసీ కాలువకు ప్రత్యేక తూమ్ ఏర్పాటు చేసి ఆయకట్టు భూములకు సాగునీరు అందించి రైతన్నలు పంటలు పండించుకునేందుకు వీలుగా తీర్మానించి అధిష్టానా నికి పంపినట్లు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో రామదుర్గం తిమ్మయ్య,మాజీ కన్వీనర్ వెంకటేష్, బోగేష్, జనార్ధన స్వామి, మాధవులు,ఓబయ్య,మాజీ ఎంపిటిసి శివలింగ,డీలర్ రాఘవేంద్ర,కొండా రాము, తిమ్మప్ప, రవితేజ, సంఘాల చంద్ర,కొండా దుబ్బ నెటప్ప,బెల్డోన బాబు,పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**చాగలమర్రి, జూన్ 10, ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ద్వారా నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే అగ్రగామిగా ఉందని ఆయన తెలిపారు. రాజధాని అభివృద్ధి, రాష్ట్రంలో పరిశ్రమలు అన్ని జిల్లాలను అనుసంధానం చేస్తూ రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అర్హులందరికీ వివిధ పింఛన్లను మంజూరు చేసే ప్రక్రియ జరుగుతోందన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చొరవతో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు గ్రామాల అనుసంధాన రహదారులు, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే కార్యక్రమం చేస్తుందన్నారు. ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన ప్రభుత్వం నిలిచిందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛపథం కార్యక్రమం..



**చాగలమర్రి, జూన్ 10, ప్రభాతవార్త:** మండల పరిధి లోని జ్ఞానాపురం రోడ్డు నూతన వంతెన వరకు రోడ్డుకి ఇరువైపులా బుధవారం డిప్యూటీ ఎంపీడీవో చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తారకేశ్వరి ఆధ్వర్యంలో స్వచ్ఛ పథం కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుకి ఇరుపక్కల చెత్తకుప్పలో పశువుల ఎరువులు తీసివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆదినారాయణ వెంకటేశ్వర్లు, పెద్ద వంగలి పంచాయతీ కార్యదర్శి చెన్ను డు, చిన్న వంగలి కార్యదర్శి ప్రదీప్ కుమార్ రెడ్డి, స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## భూ ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత..




**చాగలమర్రి, జూన్ 10, ప్రభాతవార్త :** భూ ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రస్తుత ఆధునిక రసాయనిక వ్యవసాయ సాగు పద్ధతుల్లో అత్యంత కీలకమని, నేల ఆరోగ్యంగా ఉంటే మనందరం ఆరోగ్యంగా ఉంటామని నంద్యాల వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త రాఘవేంద్ర, ఫరీదా, ఆళ్లగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ అన్నారు. బుధవారం ముత్యాలపాడు సచివాలయ సభా భవనంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రంగ నేతాజీ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చి రొట్టె సాగు, పంట మార్పిడి చేయడం వలన నేల స్వభావం పాడవకుండా ఉంటుందన్నారు. శాస్త్రవేత్త పరిధా మాట్లాడుతూ భూసార పరీక్ష ప్రతి రైతు కచ్చితంగా చేయించుకోవాలని మట్టి నమూనాలు తీసే విధానాన్ని వివరించారు. ఏడిఏ విజయ శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఏపీ ఏఐఎంఎస్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియా డి ఏ పి ఎరువులు శాస్త్రవేత్తల సూచనలు మేరకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రిజిస్టర్ కానీ రైతులు ఎరువులు తీసుకోవడం వీలుపడదన్నారు. నవభారత్ ఆయిల్ ఫామ్ కంపెనీ వెంకట్ రెడ్డి, ఏ ఈ ఓ లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా సవరణ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా జాబితాలో అరుహులైన పేర్లు తొలగిపోకుండా అలాగే బోగస్ ఓట్లు చేరకుండా పార్టీ బూత్‌స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కొత్తపల్లి మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ నారపురెడ్డి, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, బూత్ లెవెల్ ఏజెంట్లకు వివరించారు. వారు బుధవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అదేశాల మేరకు మండల కేంద్రం కొత్తపల్లిలో సర్‌పై ప్రత్యేక అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఎజెంట్లు క్రియాశీలకంగా వ్యవహారించాలని, గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితాలో పారదర్శకతను పాటించాలని అలాగే అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేయాలని ఓటర్ల వివరాల తప్పులను సరిదిద్దాలని క్షేత్రస్థాయిలో ఓటర్ల ధృవీకరణను సమర్థవంతంగా నిర్వహించాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ జడ్ వెంకట్‌రెడ్డి, గుమ్మాడాపురం మాజీ సర్పంచ్ నక్క విజయ్‌కుమార్, నాయకులు మోహన్‌యాదవ్, బుచ్చిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు.. శాశ్వత పరిష్కారం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండటం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొంటూ, నిబంధనల ప్రకారం విద్యుత్ లైన్ల ఎత్తు పెంచాలని అధికారులను కోరారు. విద్యుత్ ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి, పదో తరగతి ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, కౌలు రైతులకు హక్కు పత్రాల పంపిణీ ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. 25 వేల మంది కౌలు రైతులకు హక్కు పత్రాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొంటూ, కొన్ని గ్రామాల్లో 10 నుంచి 20 రోజులకోసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్య సమస్యలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు బ్యాంకులు మరింత రుణాలు మంజూరు చేయాలని సూచించారు. విద్యార్థులకు విద్యా రుణాల మంజూరులో బ్యాంకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ కార్యక్రమంలో ఈ ఏడాది మంచి పురోగతి సాధించామని తెలిపారు. 87 వేల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటికే 65 వేల ఎకరాల్లో సాగు పూర్తైందన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకాల నిర్వహణ, మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఆలూరు నియోజకవర్గానికి సంబంధించిన పైప్‌లైన్ పనుల అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. హాలహర్వి మండలంలోని బాబులపురం గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు పంపాలని సూచించారు. నెట్ జీరో వేస్ట్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, హాస్టళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టుల భర్తీపై సీఎండీతో మాట్లాడినట్లు, అక్టోబర్‌లో నియామకాలు చేపడతామని సమాచారం అందిందని చెప్పారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి వెంటనే మార్చాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దొర్నిపాడు మండలంలోని శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. గడివేముల మండలం సోమాపురంలో విద్యుత్ తీగల సమస్య పరిష్కారానికి ప్రత్యేక బృందాలను పంపాలని ఆదేశించారు.ఎమ్మెల్సీ మధుసూదన్ రైతులకు యాప్‌పై అవగాహన కల్పించాలని సూచించగా, ఆలూరు ఎమ్మెల్యే బి. విరూపాక్షి ఆలూరు అగ్రి ల్యాబ్‌ను అక్కడే కొనసాగించాలని, తాగునీటి పైప్‌లైన్ల ఆధునీకరణ చేపట్టాలని కోరారు. పంటల కొనుగోలు, వలస కుటుంబాల పిల్లల విద్య, సీజనల్ హాస్టళ్ల ఏర్పాటు వంటి అంశాలను కూడా ప్రస్తావించారు. సమావేశం ముగింపులో కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించి, ప్రతి గ్రామానికి ప్రతిరోజూ తాగునీరు అందించేలా ప్రభుత్వానికి తీర్మానం పంపాలని జిల్లా పరిషత్ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రమణారెడ్డి, ఆర్డీఓ సందీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

### వాగ్వాదం.. కాసేపు ఉద్రిక్తత..

వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై వైఎస్సార్‌సీపీ సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తగా, సంబంధిత శాఖ అధికారులు వాటికి వివరణలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, ప్రతిపక్ష నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. దీనికి స్పందించిన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు ప్రజలకు బాగా తెలుసని, రైతుల కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ప్రజలే తీర్పు చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం కొనసాగడంతో సమావేశంలో కొంతసేపు గందరగోళం నెలకొంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం పరిస్థితి సద్దుమణగడంతో జెడ్పీ సర్వసభ్య సమావేశం యథావిధిగా కొనసాగింది.

## లిఫ్ట్ నిర్లక్ష్యం.. బలి తీసుకున్న ప్రాణం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఆలయ పాలకవర్గ సభ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని,మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేస్తున్నట్లు సమాచారం..! పేరు కోసం పదవులా..? భక్తుల భద్రత ఎవరి బాధ్యత..? ..“ఆర్యవైశ్య సంఘం ఎందుకు..? పాలకవర్గం ఎందుకు..? కేవలం దండలు,శాలువాలు కప్పించుకోవడానికేనా..? ఆలయ నిర్వహణ,భక్తుల భద్రతపై బాధ్యత లేదా..?? అంటూ పలువురు ఆర్యవైశ్యులు ప్రశ్నిస్తున్నారు.లక్షలాది రూపాయల ఆదాయం ఉన్న ఆలయానికి చెందిన కళ్యాణ మండపంలో లిఫ్టల నిర్వహణ కూడా సక్రమంగా చేయకపోతే భక్తుల ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీస్తున్నారు..!!వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు..! ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు నంద్యాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఆలయ పాలకవర్గ సభ్యుల నిర్లక్ష్యం కారణంగానే మహిళ మృతి చెందిందని ఆరోపిస్తూ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.పోలీసులు ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం...

## ఎలినో ప్రభావం దృష్ట్యా ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాలిక

**పగిడ్యాల, జూన్ 10, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలో ఎలినో ప్రభావం దృష్ట్యా ప్రకృతి వ్యవయా సిబ్బంది ప్రణాళికను రూపొందించారు. పగిడ్యాల మండలం ప్రాతకోట, పగిడ్యాల, నెహ్రూనగర్, యూనిట్ పరిధిలో ప్రాతకోట, లక్ష్మాపురం పగిడ్యాల గ్రామాలలో కరీముల్లా, మల్లేష్, బలరాం, రామాంజి కృష్ణ, మద్దిలేటి లక్ష్మన్న అనేరైతుల పొలాలలో బుధవారం 25రకాల విత్తనాలతో విత్తనగుళిక పద్ధతితో పీఎండీఎస్ (తొలకరి జల్లులకు ముందు వేసేపంట )వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.శ్రీనివాసులు విత్తన గుళిక పద్ధతిలో పీఎండిఎస్ విత్తన గుళికల విధానం, వాటి ప్రాధాన్యత లాభాలు, వాటి ఆవశ్యకత గురించి తెలిపారు. ఎలినో ప్రభావంగురించి రైతులకు అవగాహన జాగ్రత్తలు వివరించారు. నెహ్రూనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం బయో రిసోర్స్‌సెంటర్ (బిఆర్‌సి)ని ప్రారంభించారు. పగిడ్యాలలో పీఎండిఎస్ వేసిన రైతుల పొలాలు ఫిల్డ్‌విజిట్ చేసిన అనంతరం పీఎండిఎస్ జెర్మినేషన్ వచ్చిన కేడర్ ఫీల్డ్‌విజిట్ చేశారు. ఎలినో పరిస్థితుల దృష్ట్యాప్రకృతి వ్యవసాయ కార్యాచరణ (2026-27)పుస్తకాలను సిబ్బందికి ఇవ్వడం జరిగింది. హైకోర్టు జడ్జి తండ్రి బాలవెంకటరెడ్డి, ఎన్‌ఎఫ్ఏ నరేంద్ర, ఎంపిఓ వెంకటేశ్వరమ్మ, ఎఫ్‌ఎంటీలు సుబ్బమ్మ, లలిత, ఉపేంద్ర, పగిడ్యాల మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు మహిళా సంఘాల సభ్యురాళ్లు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజ్ కి ఏడవ తరగతి తొమ్మిదవ తరగతి సీట్లు భర్తీ కోసం దరఖాస్తు

**డోన్, జూన్ 10, ప్రభాతవార్త :** ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ సంబంధించి మిగిలి ఉన్న సీట్లు భర్తకి మరియు ఏడవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి 10 6 2026 నుండి 20 6 2026 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష 24 6 2026వ తేదీ నిర్వహించబడుతుంది విద్యార్థులు ఎంపిక ప్రవేశ పరీక్ష సాధించిన మెరిట్ ఆధారంగా స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టపడుతుంది ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించబడవు అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి అని సూచించారు

## తెల్ల పశువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు



**డోన్, జూన్ 10, ప్రభాతవార్త :** తెల్ల పశువులకు ఉచితంగా జబ్బు వాపు వ్యాధి నివారణ టీకాలలో ఆవులకు ఎద్దులకు దూడలకు టీకాలు వేయించుకోవాలని వెటర్నరీ డాక్టర్ నాగరాజ్ తెలిపారు బుధవారం అర్బన్ సెంటర్లో తెల్లావులకు ఎద్దులకు టీకాలు వేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో జబ్బు వాపు వ్యాధి తెల్ల పశువులకు సోకే అవకాశం ఉందని అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని రైతులు తప్పకుండా ఎద్దులకు ఆవులకు దూడలకు టీకాలు వేయించాలని సూచించారు పదవ తేదీ నుండి ఈ నెల ఆఖరి వరకు ఉచితంగా టీకాలు వేస్తామని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పశువులు కలుషితమైన నీరు తాగడం వల్ల పచ్చి గడ్డి వాటి వల్ల కూడా జబ్బు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు కావున రైతులు సకాలంలోనే పశువులకు టీకాలు వేయించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చనుగొండ్ల డాక్టర్ డి బాను లైవ్ స్టాక్ అసిస్టెంట్ మహమ్మద్ రఫీ నవ్య తదితరులు పాల్గొన్నారు

## విలేజ్ సర్వేయర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**తుగ్గలి, జూన్ 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ విధులను నిబద్ధతతో నిర్వహిస్తున్న విలేజ్ సర్వేయర్‌పై దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఎన్‌జిఓ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాతన విఆర్వో నాగేంద్రం డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న విలేజ్ సర్వేయర్‌పై కొందరు వ్యక్తులు అత్యంత దారుణంగా దాడి చేయడం బాధాకరమని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై భౌతిక దాడికి పాల్పడటం కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదని, ప్రభుత్వ వ్యవస్థపై ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగిలో ఏమైనా లోపాలు ఉంటే ఉన్నథాధికారులకు ఫిర్యాదు చేయాలని దానికి విరుద్ధంగా ఉద్యోగిపై దాడి చేయడం హేయమైన చర్య అని , ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వజ్ర అన్వేషకులకు హోటళ్ల లో ఆశ్రయం కల్పిస్తే చర్యలు - ఎస్సై



**తుగ్గలి, జూన్ 10, ప్రభాతవార్త :** తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామ పరిధిలోని హోటల్ యాజమాన్యాలు తమ హోటళ్ళలో అన్యులకు, వజ్ర అన్వేషకులకు బస కల్పించరాదని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున హెచ్చరించారు. బుధవారం జొన్నగిరి గ్రామ పరిదిలోని హోటల్ యజమానులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్సై మాట్లాడుతు వజ్రాల కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే అన్వేషకులు నెలల తరబడి జొన్నగిరి పరిసరాల్లో ఉంటూ పంట పొలాలు, ఫైర్లలో సంచరిస్తున్నారని, దీంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవడంతో పాటు పంటలకు నష్టం వాటిల్లు తోందని పేర్కొన్నారు. ఇటువంటి వారికి ఆశ్రయం కల్పించడం ద్వారా హోటల్ యాజమాన్యాలు పరోక్షంగా ఈ సమస్యలకు కారణమవుతున్నారన్నారు. హోటళ్ళలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినా లేదా వాటిని ప్రోత్సాహించిన సంభంధిత నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

**సోషల్ మీడియా ప్రచారాలను నమ్మవద్దు :**

జొన్నగిరి పంట పొలాల్లో వజ్రాలు దొరుకుతాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు తరలిరావద్దని ఎస్సై తెలిపారు. వాస్తవాలను తెలుసుకోకుండా వజ్రాల అన్వేషణ పేరుతో ఇక్కడికి వచ్చి తమ విలువైన సమయం, ధనం, వృధా చేసుకోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాలు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బ్రహ్మణుల సంక్షేమం, అర్చకుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కర్నూలు విద్య, జూన్ 10, ప్రభాతవార్త:** బ్రహ్మణుల సంక్షేమం, అర్చకుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేసిందని బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎస్ వెంకటరామరాజు తెలిపారు. ఈసందర్బంగా బ్రహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఈడబ్ల్యుఎస్‌సీ శాఖ పరిధి నుండి ఎండోమెంట్స్ శాఖ పరిధిలోకి తీసుకువస్తు ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం బ్రహ్మణ అభ్యున్నతికి, అర్చకుల సంక్షేమానికి ధార్మిక వ్యవస్థ బలోపేతానికి ఎంతో దోహదపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రి నారా లోకేష్‌కు, ఏపీ బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాం ప్రసాద్‌కు ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది కేవలం పరిపాలన మార్పు మాత్రమే కాదు బ్రహ్మణుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తుశుద్ధి నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఏపీ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య కన్వీనర్లు ఎం కే నాగరాజు, వై విశ్వనాథ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి నవీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, వసంతకుమార్ పాల్గొన్నారు.

# వాహానల తనిఖీలో సారా పట్టివేత



**నందికొట్కూరు, జూన్ 10, ప్రభాతవార్త :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని బ్రహ్మంగారి మఠం వద్ద వాహానాలను తనిఖీ చేస్తుండగా 12 లీటర్ల నాటుసారా పట్టుబడి నట్లు ఎక్సైజ్ శాఖ సి.ఐ. రామాంజనేయులు తెలిపారు. బుధ వారం తనిఖీ చేస్తుండగా నందికొట్కూరు వైపు నుండి శికారి కృష్ణ తన జూపిటర్ మోటారు సైకిల్‌పై నాటుసారా పెట్టుకొని వస్తూ పోలీసులను చూసి వాహానాన్ని వదిలి పారిపోయాడని, దానిని తనిఖీ చేయగా 12 లీటర్ల నాటుసారా దొరికిందని ఆయన తెలిపారు. సారాతో పాటు ఏపి 40 ఈవై 8383 జూపిటర్ వాహానాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ తెలిపారు. ఎక్సైజ్‌శాఖ ఎస్సైలు జఫరుల్లా, బాష్యం శ్రీనువాసులు, హెడ్‌కానిస్టేబుల్ ఎం.కె.శేఖర్‌నాయుడు, కృపావర కుమారి, కానిస్టేబుల్ ఎం.శివన్న, సుధీర్‌కుమార్, శ్వేతారాణి పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు



**తుగ్గలి, జూన్ 10, ప్రభాతవార్త :** రైతుల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని నకిలీ విత్తనాలు, కల్తీ మందులు విక్రయించే అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని మండల ఏఓ సురేష్‌బాబు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆయన అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నిల్వలు, విక్రయ రికార్డులు, లైసెన్స్‌ల వివరాలను పరిశీలించారు. రైతుల భివషత్తుతో చెలగాటమాడే నకిలీ వ్యాపారులపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నాణ్యత లేని విత్తనాలు, కల్తీ పురుగుమందులు విక్రయించి రైతులను నష్టపరిస్తే సంభంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలతో పాటు లైసెన్స్ రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమన్నారు. రైతులు తాము కొన్న ప్రతి వస్తువుకు బిల్లు తప్పని సరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.

# 50 శాతం సబ్సిడితో విత్తనాలు సరఫరా చేయాలి



**నందికొట్కూరు, జూన్ 10, ప్రభాతవార్త :** సీజన్ ప్రారంభమవు తున్నందున రైతులకు,కౌలు రైతులకు 50 శాతం సబ్సిడీతో మొక్కజొన్న,వరి, మినుము, పెసర, కంది,సోయాబీన్ తదితర పంట విత్తనాలను ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషరన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం స్ధానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేసి ఏడిఏకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతు సకాలంలో వర్షాలు కురుస్తున్నందున ఖరీఫ్ సీజన్ 2026కు సంభంధించి రైతులు విత్తనాలు వేసుకునేందుకు సిద్దంగా ఉన్నారని అధికారులు స్పందించి సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని కోరారు. దీనిపై ఏడిఏ మాట్లాడుతు ఉన్నతాధికారుల అదేశాల మేరకు రైతులకు, కౌలు రైతులకు ఎలాంట ఇబ్బందులు లేకుండా విత్తనాలు సరఫరా చేస్తామని తెలిపారు. రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, వడ్డె శ్రీరాములు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిసారాన్ని పెంచి భూమిని పరిరక్షించండి



**వెలుగోడు, జూన్ 10, ప్రభాతవార్త :** ఖేతి బచావో అభియాన, దర్తిమాత బచావో అభియాన్ కార్యక్రమంలో బాగంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు వెలుగోడు మండలం రేగడగూడూరు, అబ్దుల్లాపురం గ్రామాలను బుధవారం ఏఓ స్వాతి ఆధ్వర్యంలో సంధర్శించారు.శాస్త్రవేత్త డాక్టర్.కె.రమణమ్మ, మాట్లాడుతు జీవన ఎరువులు వాటి ప్రాముఖ్యత, విత్తన శుద్ధి ప్రాధాన్యత, వివిధ పంటల్లో ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. అధికంగా రసాయన ఎరువులు వాడడం వలన చీడపీడలు, తెగుళ్లు ఎక్కువ అవుతాయని తెలిపారు. వేప సంభంధిత నూనెలను పంట తొలిదశలో పిచికారి చేయడం వలన పురుగు గుడ్లు లార్వాదశలను నిశింప చేయవచ్చునని సూచించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్.ఏ.మల్లేశ్వర్‌రెడ్డి మాట్లాడుతు పచ్చి రొట్ట ఎరువులైన జనుము,జీలుగా, పిల్లి పెసర వంటి పంటలను ఒక ఎకరాకు 10 కిలోల చొప్పున వేసి 45 రోజులు తరువాత పొలంలోనే దున్ని చేయడం వలన సుమారు 15 నుండి 20శాతం పోషకాలు భూమికి లభిస్తాయన్నారు. కర్బనం భూమిలో పెరిగి భూమి గుల్ల బారుతున్నారు. భూమి పరీక్ష చేయించుకోవాలని, భూసార పరీక్షల ఆధారంగా వివిధ పంటల్లో ఎరువులు వేసుకోవాలని సూచించారు. భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం ఎల్నినో వర్షాభావ పరిస్థితి వచ్చే అవకాశం ఉన్నందున వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా తక్కువ నీటి వాడుకునే పంటలు కొర్ర, సజ్జ, ఆముదం, మినుము, రాగులు నువ్వులు ఇటువంటి పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నగరూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఆస్పరి, జూన్ 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నగరూరు గ్రామంలో 1994-1999 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల అనంతరం బుదవారం నగరూరు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తరలివచ్చారు. 25 ఏళ్ళ తరువాత అందరు ఒకే చోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవదులులేకుండా పోయాయి. ఆనాటి జ్ఞాపకాలను, ఆమధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ముఖ్య అతిథులుగా డిప్యూటి డిఈఓ రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు రామలింగప్ప, సాయికిషోర్, తాయప్ప, శ్రీనువాసులు పాల్గొన్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు, పాఠశాలకు రుణపడి ఉంటామన్నారు. గురువులకు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కారించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వారు మాట్లాడుతు తమ విద్యార్థులు వివిధ హోదాలలో ఉండడం తమకు ఎంతో గర్వంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థినీ విద్యార్థులు శేఖర్, వీరేష్, గాయత్రీ, ఈరన్న, సుధాకర్, రవికుమార్, బాలశంకర్, గోవిందరాజులు, చంద్రశేఖర్, వెంకటేష్, తిమ్మారెడ్డి, సోమశేఖర్, ఆంజనేయులు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ఆదోనిటౌన్, జూన్ 10, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆదోని -నగరూరు రైల్వే స్టేషన్ల మధ్య ఒక గుర్తు తెలియని మగ మృతదేహం పడి ఉందని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సి.శివరామయ్య బుధవారం తెలిపారు. సదరు వ్యక్తి రైలు ఢీకొని మృతిచెంది ఉండొచ్చని, వయస్సు సుమారు 36 సంవత్సరాలు ఉంటుందని, ముఖం గుర్తు పట్టలేనట్లుగా ఉందని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు స్థానిక ఆసుపత్రిని సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సి.శివరామయ్య తెలిపారు.

# పోలీసు శాఖలో వినియోగంలో లేని వస్తువులు వేలం

**నంద్యాల క్రైమ్, జూన్ 10, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ ఆదేశాల మేరకు ఈ నెల 18న పోలీసు శాఖలో వినియోగము లేని వస్తువులను వేలం వేస్తున్నటుక్ల యస్‌పి కార్యాలయంఒకప్రకటనలో తెలిపారు. ఈ వేలము నంద్యాల పట్టణంలోని డియస్‌పి కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించడము జరుగుతుందని తెలిపారు. ఉదయం 10గంటల నుండి మద్యహ్నాము 1గంటవరకు వినియోగించదగని కంప్యుటర్లు ప్రింటర్లు, స్కానేర్లు ట్యాబులు, జనరేటర్లు యుపియస్ బ్యాటరీలు మరియు ఇతర వస్తువులు బహిరంగ వేలము వేస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొదలచిన ఔత్సాహికులు తమ అదారు కార్డు జిరాక్స్ ప్రతితో పాటు రూ 1000 దరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనాలని చెప్పారు. చెల్లించిన దరావత్తు సొమ్ము ఎట్టి పరిస్థితుల్లో నూ తిరిగి చెల్లించబడదు. వేలంలో దక్కించుకున్న వారు వస్తువులు అక్కడే సొమ్ము చెల్లించిదానిని స్వాదీనము చేసుకోవాలని తెలిపారు.

# 16న మండల సర్వసభ్య సమావేశం

**దేవనకొండ, జూన్ 10, ప్రభాతవార్త;** ఈనెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు మండలకేంద్రమైన దేవనకొండలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి బుధవారం తెలిపారు. అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. అధికారులు తమతమ ప్రగతి నివేదికలతో హాజరై మండలంలో నెలకొన్న సమస్యలు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

# భూసార పరీక్షలలో మంచి ఫలితాలు



**మహానంది, జూన్ 10, ప్రభాతవార్త:** రైతులు పంట పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చని ఎం సి ఫారం ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం తిమ్మాపురం, అబ్బిపురం గ్రామాల్లో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా భూసార పరీక్ష ప్రాముఖ్యత వాటి ఫలితాల అధారంగా ఎరువులను వేయడం, జీవన ఎరువులు వినియోగించడం, వ్యవసాయ సేంద్రియ పదార్థాలను సమీకృతంగా వాడే విధానం తెలుసుకోవచ్చున్నారు. అలాగే పచ్చిరొట్టె ఎరువులపై అవగాహన కల్పించారు. నేల సారవంత పెంపుదల, నేల కాలుష్యాన్ని అరికట్టడానికి అవలంబించాల్సిన వివిధ పద్ధతులను రైతులకు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జోస్నా కిరణ్మయి, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డా. గణేష్, చంద్రబోస్, కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఉచిత విద్యకు సువర్ణ అవకాశం



**రుద్రవరం, జూన్ 10, ప్రభాతవార్త:** నాణ్యమైన ఉచిత విద్య కోసం రుద్రవరం ఏపీ మోడల్‌స్కూల్‌లో 6,7,8,9వ తరగతుల మిగులు సీట్లకు ప్రవేశాల కోసం ధరఖాస్తులు ప్రారంభమయ్యాయని బుధవారం సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాల మేరకు 2026-27 విద్యాసంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ మోడల్‌స్కూల్ రుద్రవరం నందు మిగిలివున్న సీట్లు 6,7,8,9 తరగతులు, ఇంటర్ మొదట సంవత్సరం మిగులు సీట్లకు అర్హులైన విద్యార్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. అన్‌లైన్ నందు ఈనెల 10 నుండి 20 వరకు, ప్రవేశ పరీక్ష 6 నుండి 9 తరగతుల వరకు ఈనెల 24వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా ఈనెల 25న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 27న ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం విద్యార్థుల అన్‌లైన్ ప్రవేశాలు ఉంటాయన్నారు. మిగులు సీట్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక, స్థానికేతర అభ్యర్థులతో భర్తీచేయడం జరుగుతుందన్నారు. అన్‌లైన్ ధరఖాస్తు కోసం వెబ్‌సైట్ ఏపీఎంఎస్‌ఏపీసిఎఫ్‌ఎస్‌ఎస్ ఇన్. అరు హ్లైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఫర్టిలైజర్స్‌అండ్ పెస్టిసైడ్స్‌ఎరువుల యజమానులు తప్పదాలకుపాల్పడితే కఠిన చర్యలు



**పగిడ్యాల, జూన్ 10, ప్రభాతవార్త :** ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ యజమానులు తప్పిదాలకు పాల్పడితే ఫర్టిలైజర్ కంట్రోల్ యాక్ట్‌ప్రకారం కఠిన చర్యలు తప్పవనీ మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ హెచ్చరించారు.మండల కేంద్రమైన పగిడ్యాలలోని పిపిసిఎస్ మల్లికార్జున ఫర్టిలైజర్స్‌అండ్ పెస్టిసైడ్స్ శ్రీలక్ష్మిమద్దిలేటి స్వామి ట్రేడర్స్ ఎరువుల షాపులను బుధవారం మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీలక్ష్మిమద్దిలేటి స్వామి ట్రేడర్స్‌ఎరువుల షాపులో ఏపిఏఐఎంఎస్ యాప్‌లో చేసిన అమ్మకాలకు డిబిటి మిషన్‌లోచేసిన అమ్మకాలకు తేడాలు వుండటంవలన యూరియా డిఏపి స్టాక్‌కు స్టాప్ సెల్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈస్టాప్ సేల్స్ విలువ రూ. 13,06300లువిలువ కలిగిన స్టాక్ కు స్టాప్ సేల్స్‌ఇచ్చామన్నారు. యూరియా డిఏపి ఎరువులను రైతులకు అమ్మేక్రమంలో ముందుగా ఏపిఏఐఎంఎస్ 2.0యాప్ ద్వారా రైతులకు అమ్మాలి, అనంతరం వెంటనే ఐఎఫ్‌ఎంఎస్ (డిబిటి) మిషన్‌లో కూడా సేల్స్‌చూపించాలన్నారు. బిల్లువేసి చివరగా రైతు ఎరువులను అందజేయాలన్నారు. ఈ క్రమంలో ఏపిఏఐఎంఎస్ 2.0యాప్‌లో డిబిటి మిషన్ లో రెండింటిలో ఒకే రైతు ఉండాలన్నారు. ఒకే స్టాకు అమ్మాలితేడా వుండకూడదనీ, అలాకాకుండా ఏదైనాతేడా ఉన్నచో ఫర్టిలైజర్ కంట్రోల్ యాక్ట్1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామనీ మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ హెచ్చరించారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలు పంపిణీ



**గడివేముల, జూన్ 10, ప్రభాతవార్త;** ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు బుధవారం గడివేముల మండలంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలైన వీల్ చైర్స్ మరియు మానసిక దివ్యాంగులకు ఎంఆర్ కిట్స్ వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు వినికిడి యంత్రాలను ఆలింకో క్యాంపులో హాజరైన దివ్యాంగులకు ఉపకరణములను హెచ్‌ఎం శ్రీనివాసులు పంపిణీ చేశారు. గడివేముల మండలంలోని భవిత సెంటర్‌లో ఉన్నటువంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మొత్తం రెండు వీల్‌చైర్స్, నాలుగు ఎంఆర్ కిడ్స్ రెడు హీలింగ్ ఎయిడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పరికరాలను ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.ఫకీర్‌సాహెబ్, ఎ.ఆంజనేయులు, భవిత సెంటర్ ఆయా ఎన్.రాణి తదితరులు పాల్గన్నారు.

# దళిత యువకుడు గిరిపై దాడి అమానుషం



**హొళగుంద, జూన్ 10, ప్రభాతవార్త;** నెరణికి గ్రామానికి చెందిన దళిత యువకుడు గిరిపై జరిగిన దాడి ఘటనలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తంరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన హొళగుందలోని స్థానిక ఎల్‌ఎల్‌సీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న పూర్తి వివరాలను పరిగణలకి తీసుకోకుండా మరో విధంగా ఫిర్యాదు సిద్ధం చేసి అసలు నిందితులను తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న పీర్‌సాబ్‌తో పాటు నలుగురిపై కూడా స్పష్టమైన ఆరోపణలు ఉన్నప్పటికీ వారిని అరెస్టు చేయకుండా పోలీసులు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. దాడిలో పాల్గొన్న వారందరినీ వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన మరో నలుగురు వ్యక్తుల పేర్లను కేసు నుంచి తొలగించడంలో ఎస్ఐ ఎందుకు అంత ఆసక్తి చూపుతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈ కేసులో బాధితుడికి న్యాయం జరగకపోతే జాతీయ ఎస్సీ కమిషన్‌తో పాటు ఉన్నతాధికారులు, మానవ హక్కుల సంస్థలను ఆశ్రయించి పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏఈఎన్ ప్రసాద్, చిదానంద, కషప్ప, వీరేష్, నిజగుణ, మహేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పి.కోటకొండలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



**దేవనకొండ, జూన్ 10, ప్రభాతవార్త;** మండలంలోని పి.కోటకొండ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ఆలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మల్లెపల్లి రంగడు మూడు బోర్లకు మోటార్లను బిగించి నీటి సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చాలావరకు నీటి సమస్య పరిష్కారమయ్యిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తున్న ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, మల్లెపల్లి రంగడికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పెరుమాళ్ళ ప్రదీప్ కుటుంబాన్ని అదుకోవాలనీ సిపిఎం ఎంఎల్‌ఏకు వినతి



**పగిడ్యాల, జూన్ 10,ప్రభాతవార్త :** జాతీయ ఉపాధిపనులకు వెళ్లి గుండెపోటుతో మరణించిన పగిడ్యాల పెరుమాళ్ళ ప్రదీప్‌కుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలనీ కోరుతూ బుధవారం సిపిఎం మండల కార్యదర్శి పక్కీర్‌సాహెబ్ జిల్లా సిఐటియు నాయకులు గోపాలకృష్ణ , కేవిపిఎస్ జిల్లా నాయకురాలు ఉశేనమ్మ కలిసి ఎంఎల్‌ఏ గిత్త జయసూర్యకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మే 26వతేదీ ఉపాధిపనికివెళ్లి గుండెపోటుతో మృతి చెందారన్నారు. ఒక అబ్బాయి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారనీ, ఇతనిపై జీవిస్తున్న కుటుంబము వీధినపడిందన్నారు. 15రోజులు కావస్తున్నా అధికారులు మట్టిఖర్చులు ఇవ్వలేదనీ కావున ఎంఎల్‌ఏ స్పందించికుటుంబాన్ని ఆదుకోవాలని, పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సహయాన్ని బాధితకుటుంబానికి అందించాలనీ కోరగా అందుకు స్పందించి ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య ప్రదీప్‌కుమార్ కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే సహయం అందిస్తామనీ హామీ ఇచ్చారు.

# గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి



**దేవనకొండ, జూన్ 10, ప్రభాతవార్త;** టీడీపీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, గ్రామస్థాయిలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ సూచించారు. ఈ మేరకు బుధవారం సా ్ధనిక పార్టీ కార్యాలయంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో జూన్ నెలకు సంబంధించి రెండో బుధవారం మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనిట్ స్థాయి సమావేశాల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలు, సూచనలు, పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు, ఓటర్ లిస్ట్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఫీడ్‌బ్యాక్ క్వశ్చన్‌లకు సమాధానాలు ఇవ్వడం, తీర్మానాలు రూపొందించి మై టీడీపీ యాప్‌లో నమోదు చేశారు. సమావేశ వివరాలు ఫోటోలను అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలు పర్యటించి ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. రెండేళ్ల పాలనలో టీడీపీ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగడు, సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్, గిడ్డయ్యగౌడ్, గోవింద్‌గౌడ్, ఈదులదేవరబండ సుభాన్, చంద్రశేఖర్‌గౌడ్, నాగరాజుగౌడ్, కప్పట్రాళ్ల మల్లికార్జున, వెలమకూరు భాస్కర్, సురేంద్రనాయుడు, రాజాసాహెబ్, కాకర్ల శాంతకుమార్, కుక్కల తిమ్మయ్య, గద్దెరాళ్ల సూరన్న, బండపల్లి శ్రీనివాసులు, మహేశ్వరరెడ్డి, నాగేష్‌గౌడ్, మహేష్, శేషిరెడ్డి, గుడిమిరాళ్ల కౌలుట్ల, నక్క బాలకృష్ణ, శాంతకుమార్గౌడ్, పరామల నాగేష్, బాటమీద రాజు, వెంకటరెడ్డి, కుమ్మరి కృష్ణయ్య, క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్లు, ఓ-కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, జిల్లా కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు



**ఆదోనిటౌన్, జూన్ 10, ప్రభాతవార్త;** భారతదేశాన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుమారు 13 సంవత్సరాలు, భారత ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షిస్తూ బీజేపీ నేతలు ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ పార్టీ ఆదోని సెంట్రల్ అధ్యక్షులు తోవి నాగార్జున ఆధ్వర్యంలో వెంగళాపురం ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీర్ఘాయుష్షు పొందాలని, దేశాన్ని మరింత అభివృద్ధి పరచాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మమతా లోకేష్‌కుమార్, ఆదోని సెంట్రల్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేంద్రకుమార్, యువమోర్చా నాయకులు శ్రీనివాస్‌ఆచారి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జేడీ రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు వీరేష్, కార్యదర్శి నారాయణ, అంజి, ఎస్టీ మోర్చా నాయకులు మహేష్‌నాయక్‌తో పాటు మండలంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మంత్రాలయం, జూన్ 10, ప్రభాతవార్త;** మండలంలోని రాచమర్రి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026-27 విద్యా సంవత్సరానికి మోడల్ స్కూల్‌లో మిగిలిన 6, 7, 8, 9, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులు ఈనెల 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 24వ తేదీన 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల ప్రవేశాలకై ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఈనెల 25వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన ప్రవేశాలు ఈనెల 26వ తేదీన చేపడతామన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక మోడల్ స్కూల్‌ను సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వ పనుల నాణ్యత పరిశీలన



**మంత్రాలయం, జూన్ 10, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం తరపున చేసిన పనుల నాణ్యతను అధికారులు బుధవారం పరిశీలన చేశారు. ప్రధానంగా మండలంలోని మాధవరం, రాంపురం, రచ్చుమర్రి, సుంకేశ్వరి, మాలపల్లి తదితర గ్రామాల్లోని పనులను పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ ఏఈ వీరేష్ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. సీసీ రోడ్లు, గోకులం షెడ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపి వేస్తామని హెచ్చరించారు. వీరివెంట పీఆర్ ఏఈ మల్లయ్య, ఏపీడీ లోకేశ్వర్, టీఏలు రఘువీర్‌నాయుడు, వితేంద్రరెడ్డి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో పారదర్శకత ఉండాలి



**గోనెగండ్ల, జూన్ 10, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితాలో పారదర్శకత ఉండే విధంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు చూడాలని మండల టీడీపీ కన్వీపర్ తిరుపతయ్యానాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయం నందు స్పెషల్ ఇన్‌టెన్సీవ్ రివిజన్(సర్) కార్యక్రమంపై టీడీపీ కార్యకర్తలు నాయకులతో మండల కమిటీ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఓటరు జాబిత ప్రత్యేక సవరణ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఎల్‌వోల భాధ్యతలు,ఓటర్లు ధృవీకరణ విధానం మై టీడీపీ యాప్‌లో వివరాల నమోదు నవీకరణ అంశాలను వివరించారు. దీని ద్వార ఓటర్లు జాబితాలో మరింత పారదర్శకంత ఖచ్చితంత్వం తీసుకురావచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, తిమ్మారెడ్డి, రమణ, రమేష్ నాయుడు, మహల్ రహంతుల్లా, రంగముని, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, మేకల మునెప్ప,రాంపురం రఫిక్, రమేష్‌నాయుడు, రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరిగోపుల యువకుడికి డాక్టరేట్ పట్టా

– యూనివర్శిటి గవర్నర్ చేతుల మీదుగా పట్టా స్వీకారం




**జూపాడుబంగ్లా, జూన్ 10, ప్రభాతవార్త :** మండల పరిదిలోని తరిగోపుల గ్రామానికి చెందిన కాటెపోగు రాజ్‌కుమార్ తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్ అండ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పిహెచ్‌డి) పట్టా సాధించారు. బుదవారం నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్స్‌లర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్‌కుమార్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. పట్టుదల, కృషి ఉంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తరిగోపుల గ్రామానికి చెందిన కాటెపోగు వెంకటేశ్వర్ల కుమారుడు కాటెపోగు రాజ్‌కుమార్ నిరూపించాడని గ్రామస్తులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# బూత్ కన్వీనర్లు పకడ్బంధిగా పని చేయాలి



**ఆస్పరి, జూన్ 10, ప్రభాతవార్త :** ఓటరు జాబితాలో తప్పులు లేకుండా బూత్ కన్వీనర్లు పకడ్బంధిగా పని చేయాలని టిడిపి మండల కన్వీనర్ గోవిందప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలోని జెఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మండల స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారరా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు వేయిసుత్నున్నామన్నారు. గ్రామంలో ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు ఒప్పులు లేకుండా సరిచేసుకొని సక్రమంగా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి నరసన్న, మాజీ ఎంపిపి రత్నమ్మ, మాజీ ఎంపిటిసి కృష్ణయాదవ , మార్కెట్‌యార్డు డైరెక్టర్ సుదర్శన్, నాయకులు రవిరెడ్డి, ఎడ్డి శ్రీనువాసులు, హొంపయ్య, తిమ్మన్న చౌదరి, రామాంజనేయులు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

04 page 11_04 page 11.qxd 10-06-2026 PM 10:29 Page 1



# అర్హులందరికీ.. ఓటు హక్కు కల్పించాలి

**ప్రత్యేక ఓటరు జాబితా సవరణను పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్**

**నంద్యాల, జూన్ 10 ప్రభాతవార్త ప్రతినిధి :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలు) సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో బనగానపల్లె, డోన్ నియోజకవర్గాలకు చెందిన బీఎల్ఓలు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ లు స్వయంగా పాల్గొని మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో అనర్హుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఖచ్చితమైన సమాచారంతో ఓటరు జాబితాను రూపొందించాలని ఆదేశించారు. జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం కానున్నప్పటికీ, అప్పటి వరకు వేచి ఉండకుండా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని వెంటనే ప్రారంభించాలని బీఎల్ఓలకు ఆదేశించారు. 2026 జూలై 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కావడం, సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసిగా ఉండటం వంటి అర్హతలు అవసరమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదు, ఫారం-7 ద్వారా పేర్ల తొలగింపు, ఫారం-8 ద్వారా వివరాల సవరణ లేదా నియోజకవర్గ మార్పులు చేపట్టవచ్చని వివరించారు. అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్స్ పరిష్కరించిన అనంతరం సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. అవసరమైతే పోలింగ్ కేంద్రాల విభజన చేపట్టాలని,



అయితే ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఆర్ఓలను ఆదేశించారు. అలాగే ప్రతి ఏఈఆర్ఓ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నంబర్ 1950ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. సిస్టమ్ గుర్తించిన లోపాలు, వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, డోన్, బనగానపల్లె ఆర్డీఓలు, సంబంధిత నియోజకవర్గ మండలాల బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఓటర్ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయగలదు

**: మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**

**డోన్ జూన్ 10 ప్రభాతవార్త :** ఒక్క ఓటు దేశ భవిష్యత్తు మార్చగలరని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం పై భూత్ ఇన్చార్జులు క్లస్టర్ యూనిట్ ఇన్చార్యులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు ప్రజల అభివృద్ధికి మరియు రాష్ట్ర భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసే శక్తి ఓటుకుందని పేర్కొన్నారు ఓటర్ జాబితా ఎంతో కచ్చితంగా ఉంటే ఎన్నికల ప్రక్రియ అంతా పారదర్శకంగా ఉంటుందని ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందన్నారు అదేవిధంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు




ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు ముఖ్యంగా దినం సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని చిరునామా మార్పులు పేర్లలో సవరణలు లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా బూతు ఇన్చార్జులు క్లస్టర్లు తమ పరిధిలో లోని ప్రతి ఇంటికి చేరుకొని ఓటర్ నమోదు సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు ప్రతి అర్హుడు పేరు ఓటర్ జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పుసలూరులో.. మీ భూమి మీ హక్కు కార్యక్రమం



**: కర్నూలు అర్బన్ జూన్ 10 ప్రభాతవార్త**

కల్లూరు మండలం పుసులూరు గ్రామంలో నిర్వహించిన "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. భూ వివాదాలకు తావులేకుండా ప్రభుత్వ రాజముద్రతో పాసు పుస్తకాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పట్టణంలో జరుగతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కమీషనర్

**నందికొట్కూరు, జూన్ 10, ప్రభాతవార్త:**



పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం మున్సిపల్ కమీషనర్ జి.వెంకట రామిరెడ్డి పరిశీలించారు. ఆత్మకూరు రోడ్డున ఉన్న షాధిఖానా కాంపౌండువాల్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బైరెడ్డి నగర్‌లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను సందర్శించి సిబ్బందికి తగిన సలహాలు సూచనలు చేశారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకొని నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సంభంధిత అధికారులకు తెలిపారు. అనంతరం కె.జి. రోడ్డు, కాలేజి రోడ్డులోని ప్రధాన డ్రైనేజీలు చెత్తచెదారంతో నిండిపోయిన వాటిని పరిశీలించి వెంటనే తొలగించి నీరు సక్రమంగా పోయేలా చేయాలని పారిశుధ్య కార్మీకులను ఆదేశించారు. అలాగే కాలనీవాసులకు చెత్తచెదారం కాలువలలో వేయకుండా ఏర్పాటు చేసిన తొట్లలో వేయాలని చెత్త వేయడం వలన డ్రైనేజీలు నిండిపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తాయని ప్రజలు కూడా పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ దినేష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎఆర్ అడిషనల్ యస్‌పిగా చిన్నికృష్ణ బాద్యతలు

**నంద్యాల,క్రైమ్ ,జూన్ 10,ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా ఎఆర్ నూతన అడిషినల్ యస్‌పిగా బి.చిన్ని కృష్ణ ఈ రోజు బాద్యతలు స్వీకరించారు. అడిషనల్ యస్‌పిగా పదోన్నతి పొందిన అయన ఈ రోజు నంద్యాల జిల్లా ఎఆర్ అడిషినల్ యస్‌పిగా పదవీ బాద్యతలు స్వీకరించారు. అడిషనల్ యస్‌పి బి.చిన్నికృష్ణకు పోలీసు శాఖలో సుదీర్ఘ అనుభవము ఉంది. గతంలో అయన చిత్తూరు. తిరుపతి, అనంతపురము, కడప, పల్నాడు గుంటూరు వంటి పలు జిల్లాల్లో వివిద హోదాల్లో సమర్దవంతముగా సేవలు అందించారు. అంతేకాకుండా పోలీసు శాఖలోని ప్రతిష్టాత్మక విభాగమైన గ్రేహౌండ్స్‌లో కూడా అయన పని చేశారు. ఇటీవల చిత్తూరులో విదులు నిర్వహించిన అయన అక్కడ నుండి చీఫ్ అఫీసునకు బదలీ అయి ప్రస్తుతము పదోన్నతిపై నంద్యాల జిల్లాకు రావడము జరిగింది.

# ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బనగానపల్లె, జూన్ 10 ప్రభాతవార్త:**



పట్టణ శివారులోని రవ్వలకొండ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలి ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7వ తరగతి నుంచి 9వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు జూన్ 10 నుంచి జూన్ 20 వరకు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ప్రవేశ పరీక్షను జూన్ 24న నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలో సాధించిన ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక చేపట్టబడుతుందని, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశాలకు ఆఫ్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడవని, అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ విధానంలోనే దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకొని నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రిన్సిపాల్ రామలక్ష్మి సూచించారు.

# పట్టాదారు పాసుపుస్తకాలపై.. బొమ్మలు వేయించుకున్న పాలకుడు

**- వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రచారం కోసం ప్రజాధనాన్ని వృధాచేశారు**

**- నందికొట్కూరు ఎంఎల్ఏ గిత్త జయసూర్య**

**పగిడ్యాల, జూన్ 10,ప్రభాతవార్త :** పట్టాదారు పాసు పుస్తకాలపైన పొలాల సరిహద్దుల వద్దపాతే నంబరాళ్లపై సహితం బొమ్మలు వేయించుకున్న ఘనుడు,ప్రజాధనాన్ని ప్రచారం కోసం వృధాచేసిన మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి అని తీవ్రస్థాయిలో నందికొట్కూరు ఎంఎల్ఏ గిత్త జయసూర్య ధ్వజమెత్తారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మండల కేంద్రమైన పగిడ్యాలలో బుధవారం మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో భాగంగా 1217 పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పట్టాదారు పాస్‌పుస్తకాలపైన రాజముద్రతొలగించి ల్యాండ్ టైటిల్‌లీడ్ చట్టంతెచ్చి జగన్మోహన్‌రెడ్డి ఫోటోవేయించుకోవడంతో తరత రాలుగా సంపాధించుకున్న భూములు తమకు దక్కకుండాపోతాయేమో, పాట్టాదారు పాస్ పుస్తకాలు వస్తాయోరావోఅనే పరిస్థితి నాటి పాలకులు చేసిన తప్పిదాలవల్ల రైతులు 3,4యేళ్ల క్రయ, విక్రయాలుచేసేందుకు వీలులేకుండా పోయిందన్నారు. ఆడబిడ్డలకు వివాహాలు చేయడానికి,ఏదైనా



చేసుకోవడానికి ఏమీ చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఎన్‌డిఏ అధికారంలోకి రాగానే ల్యాడ్ టైటిల్‌లీడ్ చట్టం రద్దుచేస్తూ తొలిసంతకం సిఎం చంద్రబాబు చేయడం జరిగిందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకంలో మనఫోటోతోపాటు రాజముద్ర వుండేవిధంగా సిఎం ఎంతో కృషిచేసి రీసర్వేజరిగినటువంటి గ్రామాల్లో భూమిసమస్యలు, ఎండోమెంటు సమస్యలు పరిష్కరించి క్రమబద్దీకరించి రాజముద్రతోకూడుకున్న పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. పగిడ్యాల మండలం మూర్వకొండ గ్రామము, ముచ్చుమర్రి, పడమరప్రాతకోట, పగిడ్యాల గ్రామాలలో రీసర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. తహశీల్దార్, సర్వేర్‌లు, ఆర్‌డిఓ, జాయింట్ కలెక్టర్ పరిధిలో పరిష్కరించుకునేందకు సిఎం ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. రీసర్వేజరిగినటువంటి గ్రామాల్లో జాయింట్ విక్టమ్ సమస్యలును సరిచేయడం, దేవాదయశాఖభూములు, రెగ్యులైజేషన్ చేస్తూ అదేవిధంగా సర్వీస్ చాకలి, మంగలి ఇనాంభూములుపెండింగ్‌లో ఉన్నాయని త్వరలో పరిష్కారమవుతాయి, అందరు కూర్చోని పరిష్కరించుకోవచ్చనీ అన్నారు. రెవెన్యూఅధికారుల పరిధిలో ఏమైనా సమస్యలు వుంటే పరిష్కరించాలనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అదేశించారు. తహశీల్దార్ శివరాముదు మాట్లాడుతూ పట్టాదారుపాస్ పుస్తకంలో ఏమైనా పొరపాట్లు జరిగివుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామనీ తెలిపారు. పగిడ్యాల సింగిల్ విండో చైర్మెన్ బొగ్గుల దామోదరెడ్డి, మహేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ పుల్యాల వాసురెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుమిత్రమ్మ, డిప్యూటీ తహశీల్దార్ మధు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మురళీమోహన్, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం కళావతి, టిడిపి సీనియర్ నాయకులు పుల్యాల రాజశేఖరరెడ్డి, మద్దిలేటిగౌడు, లక్ష్మాపురం మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు, సిరిగౌడు, విజయ్‌చౌదరి, పగడం శేఖర్, పుల్లయ్యగౌడు, టిడిపి కార్యకర్తలు, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు

**- ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి**

**ఆదోని జూన్ 10 ప్రభాతవార్త :** భారతదేశ స్వాతంత్ర్యానంతరం అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందించిన నాయకుడిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారని ఆదోని ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయవంతంగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు, విజయాలు చేకూరాలని కోరుతూ ఆదోని పట్టణంలోని శ్రీ శ్రీ మంగరాయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి భగవంతుడు మరింత శక్తి, సామర్థ్యాలను ప్రసాదించి, భారతదేశాన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ, వ్యవసాయ, పారిశ్రామిక, సైనిక, అంతరిక్ష రంగాలలో ప్రపంచ



అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే నాయకత్వాన్ని కొనసాగించేలా ఆశీర్వదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ కి కూడా ఆయురారోగ్యాలు ప్రసాదించి, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసే శక్తిని ఇవ్వాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే డా. పార్థసారథికి దేవస్థానం విచారణకర్త నఖాతే శ్యాంప్రసాద్, ఆదోని బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నఖాతే శ్రీధర్, ఆలయ మేనేజర్ భీమాచార్, ప్రధాన అర్చకులు గురాచార్, వేద పండితులు నెరణికి దత్తాత్రేయ శాస్త్రి, గరుడాద్రి రమేష్, వేణుగోపాల్ శర్మ, గరుడాద్రి కార్తీక్ శర్మలు పూర్ణకుంభ స్వాగతం పలికి వేదోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విట్టా రమేష్, సీనియర్ నాయకులు దేశాయ్ చంద్రన్న, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గునిగిరి నీలకంఠ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, నియోజకవర్గ కోకన్వీనర్ నాగరాజు గౌడ్, వెల్లాల మధుసూదన శర్మ, మండల అధ్యక్షులు వేణుగోపాల్, ఉషారాజు, మహబూబ్ బాషా, నాగార్జున, సురేష్, సింహం నాగేంద్ర, దేశాయ్ గిరి, దేశాయ్ రవీంద్ర, బంక ముని, దేశాయ్ చక్రవర్తి, కోసిగయ్య, రామకృష్ణ, నాగేష్, సుశీలమ్మ, దుర్గాప్రసాద్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించిన వ్యక్తి అరెస్ట్..

**నంద్యాల జూన్ 10 ప్రభాస్ ప్రతినిధి**

నంద్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మావతి నగర్, తీ9 హోటల్ సమీపంలో ఉన్న సర్వే నెం.739లోని .0.50 సెంట్ల స్థలానికి సంబంధించిన నకిలీ పత్రాల సృష్టి, భూమి ఆక్రమణ, మోసం మరియు కుట్ర వ్యవహారంపై నంద్యాల 2 పట్టన పియస్ లో నమోదు అయిన అయిన కేసులో ముద్దాయి యొక్క అరెస్ట్ గురించి. గాజుల ఖాసిం సాబ్, శ్రీ/వ గాజుల అల్లి సాహబ్, నంద్యాల పట్టణానికి చెందిన వ్యక్తి. ఆయనకు సంతానం లేకపోయినప్పటికీ, బనగానపల్లెకు చెందిన గాజుల అహమ్మద్ హుస్సేన్ తన పేరును "రహమత్ హుస్సేన్"గా మార్చుకుని, తాను గాజుల ఖాసిం సాబ్‌కు వారసుడినని తప్పుడు విధంగా చూపిస్తూ నకిలీ వారసత్వ పత్రాలు మరియు ఇతర డాక్యుమెంట్లు సృష్టించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నకిలీ పత్రాల ఆధారంగా 1990 సంవత్సరంలో సర్వే నెం.739లోని త్తి.0.50 సెంట్ల స్థలాన్ని టీకా సత్యనారాయణ భార్య లక్ష్మీదేవికి విక్రయించినట్లు, అనంతరం టీకా సత్యనారాయణ కుటుంబ సభ్యులు అయిన టీకా ఈశ్వర్, టీకా ప్రవీణ్ కుమార్, టీకా నీలిమలు, అహమ్మద్ హుస్సేన్ సహకారంతో 2006 సంవత్సరంలో అదే స్థలంలోని 45 సెంట్లను పెసల శ్రీకాంత్, పెసల శ్రీనాథ్‌లకు, మిగిలిన 3 సెంట్లను షేకున్ బీకి విక్రయించినట్లు గుర్తించబడింది. ఈ ప్రక్రియలో నకిలీ పత్రాల తయారీ, తప్పుడు సబ్ డివిజన్ నంబర్ "739/3" సృష్టి, ఆధార్ కార్డులు మరియు ఇతర రికార్డులలో జనన తేదీల మార్పులు జరిగినట్లు విచారణలో తేలింది. ఈ విషయమై గాజుల ఖాసిం సాబ్ వారసుల్లో ఒకరైన గాజుల మహబూబ్ బాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల II టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన విచారణలో సాక్షులను విచారించడం, రిజిస్ట్రేషన్ పత్రాలు, రెవెన్యూ రికార్డులు, నంద్యాల శిదీవీ కార్యాలయం నుండి పొందిన విచారణ నివేదికలు పరిశీలించడం ద్వారా, నిందితులు నకిలీ పత్రాల ఆధారంగా భూమి లావాదేవీలు నిర్వహించినట్లు నిర్ధారణ అయింది. ఈ రోజు అనగా 1006 2026 ఉదయం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కేసులోని ప్రధాన నిందితుడు గాజుల అహమ్మద్ హుస్సేన్ రహమత్ హుస్సేన్ (తి1), వయస్సు 70 సంవత్సరాలు, ఖాజీవాడ, బనగానపల్లె ను నంద్యాల శిగిది బస్టాండ్ అవుట్ గేట్ సమీపంలో అదుపులోకి తీసుకుని విచారించగా, తాను తప్పుడు వారసత్వ పత్రాలు, నకిలీ డాక్యుమెంట్లు, తప్పుడు సబ్‌డివిజన్ "739/3" సృష్టి, ఆధార్ మరియు ఇతర రికార్డులలో మార్పులు చేసి భూమి విక్రయాలకు పాల్పడినట్లు వెల్లడించాడు. అతని వద్ద నుండి క్రింది సంబంధిత పత్రాల జిరాక్స్ కాపీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది: 1934, 1951 సంవత్సరాలకు సంబంధించిన వారసత్వ/దస్తావేజు పత్రాలు 1967, 1976 సంవత్సరాల రిజిస్ట్రేషన్ పత్రాలు 1982, 1990 సంవత్సరాల భూమి విక్రయ రిజిస్ట్రేషన్ పత్రాలు సర్వే నెం.739కు సంబంధించిన తప్పుడు సబ్‌డివిజన్ "739/3" పత్రాలు వేర్వేరు జనన తేదీలతో ఉన్న ఆధార్ కార్డు కాపీలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (గి.ది.) మరియు ఇతర సంబంధిత పత్రాలు విచారణలో షరీఫ్ (తి2), టీకా ఈశ్వర్ (తి3), టీకా ప్రవీణ్ కుమార్ (తి4), టీకా నీలిమ (తి5), పెసలశ్రీకాంత్ ( ఏ6), షేకున్ బీ ( ఏ7) తదితరులు పరస్పరం కుట్రపూర్వకంగా నకిలీ పత్రాల సృష్టి, భూముల అక్రమ విక్రయాలు, మోసం మరియు బెదిరింపులకు పాల్పడినట్లు వెల్లడైంది. అరెస్ట్ చేసిన ప్రధాన నిందితుడు గాజుల అహమ్మద్ హుస్సేన్ రహమత్ హుస్సేన్‌ను గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు పంపించడమైనది. కేసులో మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

# జిల్లా ఆర్థికాభివృద్ధికి హార్టికల్చర్, పశుసంవర్ధక రంగాలే కీలకం

**: వనరులను సమర్థవంతంగా వినియోగిస్తే నంద్యాలను అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దవచ్చు**

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..**

**నంద్యాల, జూన్ 10 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లాలో అపారమైన సహజ, మానవ వనరులు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోవడం వల్ల అభివృద్ధి అవకాశాలు పరిమితమవుతున్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అభివృద్ధి, ప్రజల ఆదాయ వృద్ధి, ప్రభుత్వ సేవల మెరుగుదలపై గుర్తింపు పొందిన సేవాసంఘాల సభ్యులతో మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వాటా 42 శాతం, సేవా రంగం వాటా 39 శాతం ఉండగా, పారిశ్రామిక రంగం వాటా



కేవలం 19 శాతం మాత్రమే ఉందన్నారు. పరిశ్రమల ద్వారా వచ్చే ఆదాయం తక్కువగా ఉండటం వల్ల జిల్లా ఆర్థికాభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు అధిక ఆదాయం అందించే రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రస్తుతం కేవలం 37 వేల హెక్టార్లలో సాగవుతున్న హార్టికల్చర్ పంటల ద్వారా సుమారు రూ.7 వేల కోట్ల ఆదాయం లభిస్తుండగా, దాదాపు 2.5 లక్షల హెక్టార్లలో సాగవుతున్న వరి మరియు ఇతర సాంప్రదాయ పంటల ద్వారా కేవలం రూ.3 వేల కోట్ల ఆదాయం మాత్రమే వస్తోందని వివరించారు. ఈ గణాంకాలే తోటపంటల ఆర్థిక ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. రైతుల ఆదాయాలను పెంచాలంటే హార్టికల్చర్, పశుసంవర్ధక రంగాల విస్తరణకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నంద్యాల జిల్లాలో వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులలో 20 శాతం కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నామని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే టాప్5 జిల్లాల్లో ఒకటిగా నిలబెట్టడం సాధ్యమవుతుందని కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**ఆదోని రూరల్ ,జూన్ 10, ప్రభాతవార్త:**



ఆదోని మండల పరిధిలోని బైచిగేరి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి ఉదయ్ అనే యువకుడు మృతి చెందాడు. బుధవారం సాయంత్రం ఆదోని నుండి ఎమ్మిగనూరు కి వెళ్తున్న ఉదయ్ బైక్ అదుపుతప్పి బోల్తా పడటం వల్ల ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఉదయ్ ను చికిత్స నిమిత్తం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ కోలుకోలేక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అద్దె చెల్లించని 45 మున్సిపల్ షాపులు సీజ్

**- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, జూన్ 10, ప్రభాతవార్తః**

నగరపాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్‌లలో షాపులను లీజుకు తీసుకొని నెలల తరబడి అద్దెలు చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తున్న లీజుదారుల షాపులను సీజ్ చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. తెలిపారు. 45 షాపుల లీజుదారుల నుండి సుమారు రూ.90 లక్షల బకాయిలున్నాయని పేర్కొన్నారు. గత వారం రోజులు ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా సుమారు రూ.50 లక్షల వరకు బకాయిలు వసూలు చేసినట్లు తెలిపారు. మిగిలిన బకాయిదారులు కూడ వెంటనే తమ బకాయిలను చెల్లించాలని కమిషనర్ కోరారు.

# తాగి వాహనం నడిపితే జైలు తప్పదు

**ఇస్వి ఎస్ఐ మహేష్ కుమార్**

**ఆదోని రూరల్,జూన్ 09,ప్రభాతవార్త :** రోడ్డుపై తాగి వాహనాలు నడిపితే అలాంటి వారికి జైలు శిక్ష తప్పదని ఇస్వి ఎస్సై మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన చిన్న తుంబలం గ్రామానికి చెందిన ఆవులప్ప (39) అనే వ్యక్తి కీ 3 రోజులు జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా సరే తాగి వాహనాలు నడిపితే అలాంటి వారికి జైలు శిక్ష తప్పకుండా ఉంటుందని, అందుకే వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయకూడదని ఆయన సూచించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేధమని, అలా ఎవరైనా తాగి దొరికితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అలాగే గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తే అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు..



**చాగలమర్రి జూన్ 10: ప్రభాతవార్త :**

ఇటీవల వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మురుగు కాలువలు నిండి రోడ్లపై ప్రవహిస్తుండడం గమనించిన పంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మురుగు కాలువలలోని చెత్త తీసివేయుటకు పారిశుద్ధ్య కార్మికులకు ఆదేశాలు ఇచ్చారు. బుధవారం కాలువలలో పేరుకుపోయిన చెత్త చెదారమంతా తీసి ట్రాక్టర్ ద్వారా తరలించడం జరుగుతుంది.

# గుండ్రేవుల జల సమర దీక్షను విజయవంతం చేద్దాం

**: రాయలసీమ ఐక్య విద్యార్థి సంఘాల పిలుపు**

**కర్నూలు సీటీ జూన్ 10 ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం కరువు వలసలను నివారించేందుకు, జిల్లా త్రాగు,సాగునీటి సమస్యలను తీర్చేందుకు గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఈనెల 11వ తేదీ గురువారం కర్నూలు ప్రగతి సమితి నాయకులు శ్రీహర్ష ఆధ్వర్యంలో కోడుమూరు నగరంలో జరిగే జల సమర దీక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాయలసీమ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్, బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వి.భరత్ కుమార్ ఆచారి,రాయలసీమ యువజన విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రంగముని నాయుడు పిలుపునిచ్చారు. తుంగభద్ర నదిపై కర్నూలు నుండి కడప వరకు రాయలసీమ ప్రజల సాగు,తాగునీటి అవసరాలను తీర్చడానికి నిర్మించిన కేసీ కెనాల్ కు 31.90 టీఎంసీల నీటివాట కలదని అయితే తుంగభద్ర నదిలో 1.5 టీఎంసీల కెపాసిటీ కలిగిన సుంకేసుల ప్రాజెక్టు మినహా మరేప్రాజెక్టు లేదని దీనివల్ల రాయలసీమ ప్రజలు ప్రతి సంవత్సరం తుంగభద్ర నది నుండి దాదాపు 200నుండి 400 టీఎంసీల నీటిని వాడుకోలేక దిగువకు పంపించి తద్వారా సముద్రం పాలు అవుతున్నాయని, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపడితే కర్నూలు జిల్లాలోని పశ్చిమప్రాంతంలోని నియోజకవర్గాలకు నీరందడమేకాక కేసీ కెనాల్ కు సమృద్ధిగా నీటి లభ్యత ఉంటుందని పేర్కొన్నారు.